షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 9 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు



- ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు.
- కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు
- అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది
- అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు.

హైదరాబాద్

ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఒక స్పష్టత అయితే వచ్చింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ అరెస్ట్ ఖాయమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు. దీంతో న్యాయనిపుణులతో న్యాయపరమైన అంశాలు మాత్రమే చర్చించిన కేటీఆర్ పార్టీ కార్యక్రమాలను ఎవరు తీసుకెళతారన్న దానిపై కూడా గులాబీ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. నందినగర్ లోని కేటీఆర్ నివాసం నుంచే ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ తో కూడా ఈ విషయాలను చర్చించినట్లు తెలిసింది. కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు జరిపారు. అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది. అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు. కవితకు పార్టీ పగ్గాలు తాత్కాలికంగానైనా అప్పగించేందుకు కేసీఆర్ సుముఖత వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. - మిగతా3లో



# ఓ వైపు చలి... మరో వైపు వైరస్

- రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి
- మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది.
- చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు
- సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు

హైదరాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు - మిగతా3లో

## స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని అనుమతి ఇచ్చారు

- ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నది
- ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచింది
- ఇస్రో చాలా గొప్ప సంస్థ
- గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారు
- ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నది




# మందు బాబులకు షాక్


- తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేత
- టీజీబీసీఎల్ బీర్ల ప్రాథమిక ధరను 2019 నుంచి ఇప్పటి వరకు సవరించలేదని.
- తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయి




# హైకోర్టులో కేటీఆర్‌కు చుక్కెదురు

- విచారణ సమయంలో కేటీఆర్‌తో లాయర్ కలిసి కూర్చునే అవకాశం లేదని
- సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు హైకోర్టు అనుమతి
- గురువారం ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు

# తెలుగు రాష్ట్రాల్లో ఎవరు బెటర్?



ఎన్నికల సమయంలో అన్నిరాజకీయ పార్టీలు అలివి కాని హామీలు ఇస్తాయి. ఆ హామీలను విని ప్రజలు పట్టం కడతారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలు విషయంలో అధికార పార్టీ గత ప్రభుత్వం పై నెపం నెట్టే ప్రయత్నం చేస్తుంది. అది ఆంధ్రప్రదేశ్ అయినా.. తెలంగాణ అయినా ఒక్కటే. గత ప్రభుత్వాలు చేసినఅప్పుల కారణంగా తాము సంక్షేమ పథకాలను అమలు చేయలేకపోతున్నామని అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ప్రజలకు అవన్నీ అనవసరం. ఎన్నికలకు ముందు అప్పుల గురించి ముందే తెలిసినా ఎన్నికల ప్రచారంలో మాత్రం హామీలు ఇచ్చి ఇప్పుడు కోత పెట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.




## హెచ్ఎంపీవీ వైరస్

- రైల్వేస్టేషన్లు, ఎయిర్‌పోర్టుల స్క్రీనింగ్..!
- కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం
- దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ
- హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి.


# స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని అనుమతి ఇచ్చారు

**తిరువనంతపురం:** ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.
ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ..



ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్




దేశంలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు వైరస్ ఏడుగురికి పాజిటివ్‌గా తేలింది. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల వద్ద పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసింది. దేశంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ పెరుగుదల నేపథ్యంలో సివిల్ సర్జన్లందరికీ ఒక సలహా జారీ చేసినట్లు హర్యానా ఆరోగ్య మంత్రి ఆర్టీ సింగ్‌రావు తెలిపారు. హర్యానాలో ఇప్పటివరకు ఒక్క హెచ్ఎంపీవీ కేసు రికార్డవలేదని.. అయితే, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. హెచ్ఎంపీవీ ముప్పు నేపథ్యంలో ప్రభుత్వాలు నిఘాను పెంచాయి. రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలతో పాటు రద్దీగా ఉండే ప్రాంతాల్లో స్క్రీన్ చేస్తున్నారు. దగ్గు, జలుబుతో ఆసుపత్రులకు వచ్చే రోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. వాటిని స్క్రీన్ చేయడంతో పాటు పలు రాష్ట్రాల్లో రోగులను ఉంచేందుకు ఐసోలేషన్ వార్డులను సైతం సిద్ధం చేస్తున్నారు. హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలను కలిగిస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలంగా లేని వ్యక్తులకు ప్రమాదకరం. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల్లో ఎక్కువగా వ్యాప్తి చెందేందుకు అవకాశం ఉంది.

# కనిష్టానికి వృద్ధిరేటు

**ముంబై :** భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది.. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందంజలోనే ఉంది.. ఈ క్రమంలో ఎఫ్ వై25లో భారతదేశ జీడీపీ వృద్ధి 4 సంవత్సరాల కనిష్ట స్థాయి 6.4%కి చేరుకోవచ్చని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. మందగమనం, ఆర్థిక కార్యకలాపాల గురించి హైలైట్ చేస్తుంది.. భారత ఆర్థిక వ్యవస్థ నాలుగేళ్లలో అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. భారతదేశ ఉఆఖ వృద్ధి ఎఫ్ వై24లో 8.2% నుంచి ఎఫ్ వై25లో 6.4%కి తగ్గుతుందని అంచనా వేసింది..మొదటి ముందస్తు అంచనాల మందగమనం ఆర్థిక కార్యకలాపాల మరింత పతనాన్ని హైలైట్ చేస్తుంది.. ఆర్థిక వ్యవస్థ గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది."ఎఫ్ వై 2023-24 కోసం జీడీపీ తాత్కాలిక అంచనా లో 8.2% వృద్ధి రేటుతో పోలిస్తే ఎఫ్ వై 2024-25లో వాస్తవ జీడీపీ 6.4% పెరుగుతుందని అంచనా వేసింది.. నామమాత్ర జీడీపీ 9.7% వృద్ధి రేటును సాధించింది. ఎఫ్ వై 2024-25 ఈజలో 9.6% వృద్ధి రేటు కంటే ఎక్కువ 2023-24" అని ఔూ డేటా పేర్కొంది.మార్చి 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి



ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ అంచనా 6.6% కంటే ఈ అంచనా తక్కువగా ఉంది.. ముందస్తు అంచనా, బడ్జెట్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తుంది.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన 5.4% జీడీపీ వృద్ధికి షాక్ ఇచ్చింది. ఈ ఆశ్చర్యకరమైన సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను మునుపటి 7.2% నుంచి.. 6.6%కి తగ్గిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది..స్థిర ధరల వద్ద వాస్తవ జిడిపి ఎఫ్ వై24లో రూ.173.82 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై25లో రూ.184.88 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్రపు ఉఆఖ గత ఏడాది రూ.295.36 లక్షల కోట్లతో పోలిస్తే 9.7% వృద్ధి చెంది రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా.రియల్ గ్రాస్ వాల్యూ యాడెడ్ (ఉఎం) 6.4% వద్ద పెరుగుతుందని అంచనా వేయగా.. ఇది ఎఫ్ వై 24లో 7.2% నుంచి క్షీణత ఉండవచ్చు..మందగమనం ఉన్నప్పటికీ, కీలక రంగాలు ఆశాజనకంగా ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు ఎఫ్ వై 24లో 1.4% నుంచి 3.8% పెరుగుతాయని అంచనా వేశారు.. నిర్మాణ రంగం 8.6%, ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు 7.3% వృద్ధి చెందుతుందని అంచనా వేశారు.గృహ వ్యయానికి కీలక సూచిక అయిన ప్రైవేట్ తుది వినియోగ వ్యయం (ఖఈఅఇ) ఎఫ్ వై 24లో 4.0%తో పోలిస్తే ఎఫ్ వై 25లో 7.3% పెరుగుతుందని అంచనా వేశారు. ఇంతలో, ప్రభుత్వ తుది వినియోగ వ్యయం (ఉఈఅఇ) గత ఆర్థిక సంవత్సరం 2.5% నుంచి 4.1% వృద్ధి రేటుతో పుంజుకోవచ్చని అంచనా వేశారు. వృద్ధి క్షీణించినప్పటికీ, కొన్ని రంగాలు స్థితిస్థాపకంగా ఉండే అవకాశం ఉందని ఈ అంచనాలు పేర్కొంటున్నాయి.. మొత్తం వృద్ధి మందగించినప్పటికీ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయని ఈ డేటా చెబుతోంది.

## 'ఆప్'కు మమత మద్దతు.. కృతజ్ఞతలు చెప్పిన కేజ్రీ



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కి మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ మద్దతు తెలిపింది. ఇప్పటికే ఆప్‌కు మద్దతిస్తున్నట్టు సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ప్రకటించిన నేపథ్యంలో టీఎంసీ మద్దతు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మమతాబెనర్జీకి కేజ్రీవాల్ కృతజ్ఞతలు తెలిపారు. "ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతిస్తున్నట్టు టీఎంసీ ప్రకటించింది. మమతా దీదీకి వ్యక్తిగతంగా నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. థాంక్యూ దీదీ.. మేము బాగున్నప్పుడు, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడూ కూడా మీరు మా వెన్నంటే ఉండి ఆశీర్వదిస్తున్నారు" అని కేజ్రీవాల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆయన ట్వీట్‌కు టీఎంసీ ఎంపీ డెరిక్ ఒబ్రెయిన్ వెంటనే 'ఎక్స్'లో స్పందించారు. మేము మీకు బాసటగా ఉంటామంటూ ఆ ట్వీట్‌లో ఒబ్రెయిన్ హామీ ఇచ్చారు. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తుపెట్టుకున్నప్పటికీ ఆ తర్వాత జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేసింది. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తున్నట్టు ఆప్ మొదట్లోనే ప్రకటించింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.


## మహిళల శరీరంపై కామెంట్ చేసినా.. లైంగిక వేధింపే అవుతుంది: కేరళ హైకోర్టు




**కొచ్చి:** మహిళల శరీరం నిర్మాణంపై ఎటువంటి వ్యాఖ్యలు చేసినా.. అది లైంగిక వేధింపు అవుతుందని కేరళ హైకోర్టు పేర్కొన్నది. జస్టిస్ ఏ బదరుద్దీన్ ఈ తీర్పును ఇచ్చారు. కేరళ విద్యుత్తు శాఖకు చెందిన ఓ మహిళా ఉద్యోగినిపై మరో ఉద్యోగి కామెంట్ చేశారు. దీంతో ఆమె లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఆ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆ ఉద్యోగి కోర్టును ఆశ్రయించాడు. 2013 నుంచి ఆ ఉద్యోగి చాలా అసభ్యకరమైన భాషను వాడారని, 2017లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు, వాయిస్ కాల్స్ చేసేవాడని ఆమె ఆరోపించింది. విద్యుత్తు శాఖకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండాపోయిందన్నారు. మహిళా ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఐపీసీలోని సెక్షన్ 354ఏ(లైంగిక వేధింపులు), 509(మహిళను కించపరచడం), సెక్షన్120(ఓ) కింద కేసు బుక్ చేశారు. కేరళ పోలీసు చట్టంలోని సెక్షన్ 120(ఓ) కింద కూడా ఆ ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కోర్టు పేర్కొన్నది. అయితే కేవలం శరీర శౌష్టవం బాగుందని కామెంట్ చేసినంత మాత్రానా.. తనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారని, ఆకేసును కొట్టివేయాలని విద్యుత్తు శాఖ ఉద్యోగి కోర్టును ఆశ్రయించారు. కాల్స్, మెసేజ్‌లతో నిందిత వ్యక్తి లైంగిక వేధింపుల కామెంట్స్ చేసినట్లు మహిళా ఉద్యోగి ఆరోపించింది. అయితే ఐపీసీలోని సెక్షన్ 354ఏ, 509తో పాటు సెక్షన్ 120 కేరళ పోలీసు చట్టం ప్రకారం నిందితుడిపై తగిన ఆధారాలు ఉన్నట్లు హైకోర్టు తెలిపింది.

## రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. కాంగ్రెస్ మరో స్కీమ్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించడంతో ప్రధాన పార్టీలన్నీ హామీలతో దూసుకు వెళ్తున్నాయి. ప్రధానంగా మహిళలకు ఆర్థిక సహాయం, వృద్ధులకు ఉచిత ఆరోగ్యం స్కీమ్‌లతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ 'జీవన్ రక్షా యోజన' స్కీమ్‌ను బుధవారంనాడు ప్రారంభించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపిస్తే ఈ పథకం కింద రూ.25 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన రెండో వాగ్దానమిది. జనవరి 6న 'ప్యారీ దీదీ యోజన'ను ఆ పార్టీ ప్రారంభించింది. ఈ పథకం కింద ఢిల్లీలోని మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. తాజాగా రెండో స్కీమను ప్రకటిస్తూ, అధికారంలోకి రాగానే రెండు పథకాలను అమలు చేస్తామని తెలిపింది.




రూ.25 లక్షల ఆరోగ్య బీమా

జీవన్ రక్షా యోజన పథకాన్ని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ప్రారంభిస్తూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఈ పథకాన్ని చేర్చాలని పార్టీ నిర్ణయించిందని అన్నారు. ఈ పథకం కింద రూ.25 లక్షల వరకూ ఆరోగ్య బీమా కల్పిస్తామని, రాజస్థాన్‌లోనూ ఇదే తరహా పథకాన్ని తాము ప్రారంభించామని చెప్పారు. ఈ పథకం కింద ప్రజలందరికీ రూ.25 లక్షల వరకూ ఉచిత ఆరోగ్య చికిత్స అందిస్తామని, దీనికి ఎలాంటి షరతులు, ఆంక్షలు ఉండవని చెప్పారు. రాజస్థాన్‌లోని 'చిరంజీవి యోజన' తరహాలో రూపొందించిన పథకం ఇదని, రాజస్థాన్‌లో ఆరోగ్య హక్కు చట్టం తెచ్చామని తెలిపారు. ఇదొక విప్లవాత్మక పథకమని అన్నారు. జీవన్ రక్షా యోచన పథకాన్ని ఇక్కడ కూడా ప్రారంభించేందుకు తనను పిలవడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీలో ఇదొక 'గేమ్ ఛేంజర్' స్కీమ్ అని, ప్రజల వద్దకు ఈ పథకాన్ని అందరూ తీసుకెళ్లాలని కోరారు.

అసెంబ్లీ ఎన్నికలు 2025

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలను జనవరి 7న ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 5న పోలింగ్, ఫిబ్రవరి 8న కౌంటింగ్ ఉంటుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాలకు 62 సీట్లను ఆప్ గెలుచుకోగా, బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. ఆప్‌కు 53.57 శాతం ఓట్లు పోలవ్వగా, బీజేపీ 38.51 శాతం ఓట్లు కైవసం చేసుకుంది.

## రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాద భీమా

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ.1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు. రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) ఈ స్కీమ్‌ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్‌హెచ్‌ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధానించిన ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్‌లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# ఆ పేరుకు కళంకం తేవడం నాకు ఇష్టం లేదు : తమిళనాడు సీఎం

అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యులు మాటిమాటికి అన్నా యూనివర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూనివర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయోగ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. 'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకోలేదు. నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లేదు. ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు.




అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై విద్యార్థిని తన స్నేహితునితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

# ప్రజలారా సంక్రాంతి కి సొంత ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**- అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**
**- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి**
**- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరం**





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 08:** సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు సైబరాబాద్ పోలీసులు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ దృష్ట్యా దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

- మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది.
- సైబరాబాద్ కమీషన్ రేట్లలో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీ టీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.
- విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారు లలో పెట్టడం చేయరాదు.
- ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.
- బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతో పాటే తీసుకెళ్లాలి.
- ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
- గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
- పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.
- టైమర్ తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి.
- మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్ మరియు పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలి, వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడుతుంటారు అన్న విషయాన్ని గమనించండి.
- విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
- ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.
- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్ లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.
- బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు.
- ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం ను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.
- మీ ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకొంటూ వుండాలి. మీ ఇంటికి వచ్చే, వెళ్ళే దారులు మరియు ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకొని డీవీర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశం లో పెట్టుకోండి.
- హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసి టివి లు ఆన్ లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం.
- ఇంటి భద్రతా పరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులు తో పాటు హై ఎండ్ సెక్యూరిటీ లాక్ సిస్టం ను వాడడం మంచిది.
- సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది.
- ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సార్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సార్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్ లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది.
- సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ ఫోన్ నెంబరు దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే నియంత్రించడం చాలా సులభం.
- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలి.
- నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి.
- కాలనీ వాళ్లు కమిటీలు వేసుకొని వాచ్ మెన్ లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.
- రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్ లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్ మెన్ లకు తెలపాలి.
- ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గర ఉంచుకోవడం మంచిది.
- సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్ళే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు.
- కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి

ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## పథకాల అమలు పేరుతో కాలయాపన-పటేల్ వంశి రెడ్డి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 08:** ప్రభుత్వం పథకాల అమలు పేరుతో కాలయాపన చేయడం సరైంది కాదని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశి రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు. విద్యార్థుల ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నత్త నడక గా సాగుతున్న ఆలేరు రైల్వే గేటు అండర్ పాస్ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైల్వే గేట్ పనుల ఆలస్యం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకం ద్వారా కొన్ని స్టాప్ లలో బస్సులను ఆపడం లేదని దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బస్సు టికెట్ ధర తగ్గించి అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

## కాకతీయ కాలువలో గుర్తు తెలియని మహిళ మృత దేహం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 08:** హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ కెనాల్ లో బుధవారం రోజున సాయంత్రం ఐదు గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది. ఈమె వయసు సుమారు 50 సంవత్సరాలు, నీలిరంగు చీర కలిగి ఉన్నది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసినవారు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ 8712670773, 8712574726, నంబర్లను సంప్రదించాలని తెలిపారు

## హుజురాబాద్ లో చెట్టును ఢీ కొన్న లారీ క్లీనర్ మృతి డ్రైవర్ కు తీవ్ర గాయాలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూలర్ ప్రతినిధి జనవరి 08:** చెట్టును లారీ ఢీ కొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హుజురాబాద్ మండలం మాందాడిపల్లి వద్ద బుధవారం తెల్లవారుజామున హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టు కు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్ లో డ్రైవర్, క్లీనర్ ఇరుక్కుపోయారు. వాళ్లను బయటకు తీసేందుకు హుజురాబాద్ సీఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైర్ రెస్క్యూ సిబ్బందిని పిలిచి క్రేన్ సహాయంతో లారీని పక్కకు తరలించారు. క్లీనర్ తీవ్ర గాయాలతో ఉన్నాడు. వీరిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లారీ క్లీనర్ మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రి మార్చు రికి తరలించారు. ఈ ఘటన జాతీయ రహదారిపై జరగటం, క్యాబిన్ లో ఇద్దరు ఇరుక్కోవడంతో వారిని తీసేందుకు దాదాపు గంటకు పైగా ఫైర్ పోలీసు సిబ్బంది కృషి చేయడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కాగా క్లీనర్ మృతి చెందగా డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.

## ధర్మరాజు పల్లి ఎక్స్ రోడ్డు లో డివైడర్ ను ఢీ కొట్టిన ట్రాలీ ఆటో



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 08:** హుజూరాబాద్ మండలం ధర్మరాజు పల్లి గ్రామ ఎక్స్ రోడ్డు స్టేజి వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి డివైడర్ ను ఢీ కొన్న ఆటో ట్రాలీ.. అందులో ప్రయాణిస్తున్న 13 మంది వ్యవసాయ కూలీలకు స్వల్ప గాయాలు కావడంతో 108 వాహనంలో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .. ఉప్పల్ గ్రామానికి వ్యవసాయ కూలి పనులకు వెళు _న్న కందుగులకు చెందిన కూలీలు గాయపడ్డ వారిలో ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**మోసగాళ్ల వలలో పడోద్దు 1930 కి ఫిర్యాదు చేయండి**

**సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పోలీసులు**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 08:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జమ్మికుంట పోలీసులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ....గ్రూపుల్లో వచ్చే పిడిఎఫ్ లింకులను ఓపెన్ చేయవద్దని అలా ఓపెన్ చేస్తే అకౌంట్ లో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు తమ అకౌంట్లో నుండి వేల రూపాయలు దండుకుంటున్నారని ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్ళు బారిన చాలా మంది పడుతున్నారని వారి అకౌంట్ లో నుండి లక్షల డబ్బులు పోగొట్టుకుంటున్నారని ఒకవేళ మీరు గనుక సైబర్ నేరగాళ్ల వలలో పడి మీ అకౌంట్ లో నుంచి డబ్బులు పోయి మోసపోతే 24 గంటల్లోపు 1930 నెంబర్ కు కాల్ చేసి వెంటనే ఫిర్యాదు నమోదు చేసుకోవాలని, అలా ఫిర్యాదు చేసిన వెంటనే సైబర్ నేరగాలైన వారి అకౌంట్ ఫ్రీజ్ చేయబడుతుందని, మీరు పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందవచ్చని వారన్నారు. చాలామంది యువత ఈ మధ్యకాలంలో జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల వారు 1930 గురించి తెలియక డబ్బులు పోగొట్టుకున్నాక తమ కుటుంబానికి ఎలాంటి సమాధానం చెప్పుకోవాలో తెలియక ఆత్మహత్యకు పాల్పడ్డారని అలా చాలా మంది చనిపోయిన సందర్భాలు కనబడ్డాయని ఇక మీదట అలాంటి పొరపాట్లు జరగకుండా 1930 పై అవగాహన కల్పించడానికి ఇలా కార్యక్రమాలు చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వివి రావు పేట్ లో గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండరు ఆవిష్కరణ





**గల్ఫ్ కార్మికుల సమస్యలకు అన్ని వేళలా సహకారం అందిస్తాం**

**- వివి రావు పేట్ గల్ఫ్ సంఘం వెల్లడి**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 08:** గల్ఫ్ దేశాల్లో ఉంటున్న కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారికి గల్ఫ్ సంఘం అన్నివేళలా అండగా ఉంటూ సహకారం అందిస్తామని గల్ఫ్ సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం రోజున మండలంలోని వి వి రావు పేట్ గ్రామంలో గల్ఫ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గల్ఫ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల నుండి ఇప్పటి వరకు నిరంతరాయంగా గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని రానున్న రోజుల్లో కూడా గల్ఫ్ కార్మికులకు తమ భరోసా కల్పిస్తామని చెప్పారు. ప్రమాదవశాత్తు గల్ఫ్ కుటుంబాలకు లేదా సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం గా సంఘం నుండి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ నాయకులు పెనుకుల అశోక్, మహేష్,నారాయణ, రఘుపతి, శ్రీమాన్,ప్రసాద్, స్వామి, వెంకటి, రాజేందర్, రఘు,లింగం,రవి, ప్రవీణ్, గణేష్,రవి,రాజశేఖర్,మధు, శేఖర్, ప్రవీణ్,విశాల్,రమేష్, శ్రీనివాస్ రాజేష్, నరేష్, రాజు,నరేష్,గంగాధర్, గంగరాజు, సుజాత,మానస తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సబ్ స్టేషన్ కు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మార్వో,ఏఈ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 08 :** శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటి పాముల గ్రామంలో ఎమ్మార్వో మురళీకృష్ణ,ఏఈ కిరణ్ లు నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాధాకృష్ణ, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య,రంజిత్,బాలాజీ,కురుమన్న,కొండలయ్య,శివయ్య,రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బిజెపి పార్టీ నాయకుల్లారా





## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 08:** కమలా పూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి ప్రియాంక గాంధీ పైన అనుచిత వాక్యాలు చేసిన బిజెపి పార్టీ కి చెందిన ఢిల్లీ మాజీ పార్లమెంట్ సభ్యుడు రమేష్ బిదూరి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా దూడల శ్రీకాంత్ మాట్లాడుతూ బండ కట్టినా కుక్క తోక వంకర గానే అనే విధంగా బీజేపీ పార్టీ ఎప్పుడు మహిళలను ఈ దేశ మహిళా సమాజాన్ని చులకనగా చూడటం, కించపరచడమే విధిగా వ్యవహరించడాన్ని ఖండించారు ప్రతిరోజు ఏదో విధంగా దళితులు ఆదివాసీల మహిళల పైన, బీజేపీ నాయకులు వారి యొక్క అక్కసును కక్కుతూ అవమానించడమే పనిగా పెట్టుకుంటున్నారు..ఒకపక్క వాళ్ళ నాయకుడు భేటీ బచవో భేటీ పడావో అని అంటాడు మరో పక్క అతన్ని ఆచరించే వాళ్ళు మహిళల పైన మాటల దాడులు చేస్తారు ఇలాంటి చర్యలు మళ్లీ జరిగితే యావత్తు దేశం సహించబోమని కబర్దార్ బీజేపీ నాయకులరా అని దూడల శ్రీకాంత్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొండపాక మనీష్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ధర్మాల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు చేరాల రోహిత్, ఎంబటి తేజ, కుక్కల కుమార్ అసెంబ్లీ సెక్రటరీ పైస శరత్ ఆడెపు శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శులు పాకా అనిల్, పుల్ల వెంకటేష్, గాలిబ్ నవీన్, మొగిలిచర్ల శ్రీనివాస్ యువజన నాయకులు మొండెద్దుల నాగరాజు, మాట్ల మనోజ్, కడారి వెంకటేష్, ఎర్రగొల్ల అనిల్, ఆకిన పెల్లి శ్రీకాంత్, జక్కుల రాజు, సత్యపాల్, రాజేష్ వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## శ్రీ రంగాపురం మండల కేంద్రంలో

# ఘనంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి జన్మదిన వేడుకలు







**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం మండలం ప్రతినిధి జనవరి 08**: శ్రీరంగాపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తాటి పాముల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి వెంకటయ్య నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘా రెడ్డి తమ గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. జానంపేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ సభ్యులు కేక్ కట్ చేసి, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు కంబాళాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్,ఎస్టీ సెల్ కాంగ్రెస్ నాయకులు బలరాం నాయక్ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. శేరుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మేఘా రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.నాగరాల గ్రామంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

# ఎల్లప్పుడూ పేదలను ఆదుకుంటుంది





## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 08:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగం తెలిపారు. ఎల్లారెడ్డి పేట లోని శ్రీలక్ష్మి మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ రామచంద్రం ఆధ్వర్యంలో జరగడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉందని అన్నారు. జిల్లాలోని ఎల్లారెడ్డి పేట మండలానికి 1 కోటి 41 లక్షల రూపాయల చెక్కులను అందజేసి మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు అభివృద్ధి చేస్తూనే మరో వైపు సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు సన్న వడ్లకు 500 బోనస్ ను కూడా ఇవ్వడం జరిగిందన్నారు అంతే కాకుండా జనవరి 26 నుండి రైతు భరోసా ను సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తూ భూమి లేని నిరుపేద కుటుంబాలకు కూడా సంవత్సరానికి 12 వేల రూపాయలు వేస్తామని ప్రభుత్వం తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరమ్మ భరోసాగా పిలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటీ రామ్ రెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, పి ఎస్ ఎస్ సి చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ పిఎస్ఎస్సి వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి, పలువురు డైరెక్టర్ లు, నాయకులు ఎస్కే సాహెబ్, షేక్ గౌస్, శ్రీనివాసరెడ్డి, గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, బండారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నీచర్ షాపు ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 08:** ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ నెహ్రూ నగర్ కేబుల్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నీమన్ ఫర్నీచర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో చాలా ప్రజాదరణ పొంది ఉన్నత స్థానంలో ఉండాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హెచ్ బీ కాలని డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టిప్పర్ ఢీ కొని పసునూరు గ్రామానికి చెందిన భగవత్ రాజు మృతి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 08:** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన భగవత్ రాజు (28) రాత్రి కొండాపూర్ సమీపంలో టిప్పర్ ఢీ కొట్టగా రాజు తలకు తీవ్రంగా దెబ్బ తగలడంతో అటు నుండి వస్తున్న వెంకట్రావు పేట మాజీ సర్పంచ్ జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ రఘు లక్ష్మణ్ 108 కు ఫోన్ చేసి హాస్పిటల్ కు తరలించగా హాస్పిటల్ లో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు, మృతుడు రాజుకు రెండు సంవత్సరాల కుమారుడు భార్య ఇప్పుడు గర్భవతి. మేడిపల్లి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ పరిశీలించిన తరువాత మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. 108 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించిన జిర్డ్స్ స్వచ్ఛంధ సంస్థ చైర్మెన్ అంగడి ఆనంద్ ను ఎస్సై శ్యాం రాజ్ అభినందించారు

## దేశాయి పేట వెంకట్రావు పేట గ్రామాల్లో నూతన ఎరువుల గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 08:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో భీమారం మండలంలోని దేశాయి పేట గ్రామంలో 10 లక్షలతో వెంకట్రావు పేట గ్రామంలో 10 లక్షలతో నూతన ఎరువుల గోదాముల నిర్మాణానికి నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గోదాముల నిర్మాణం పూర్తయితే రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఇందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రైతులు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహాదేవ్ పూర్ బాలికల ఉన్నత పాఠశాలగా ఎంపిక




**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జనవరి 08:** విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తులు సంస్థలకు హై బీజ్ టీవీ వారు ఎడ్యుకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డు 2024 ను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రంగం నుండి ఉత్తమ పాఠశాలల విభాగంలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జడ్పి హెచ్ ఎస్ మహాదేవ్ పూర్ బాలికల పాఠశాలను ఎంపిక చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత తెలియజేశారు. హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదిక గా ఈ అవార్డును ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయ బృందం ఈ నెల 07 న అందుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత మాట్లాడుతూ మా పాఠశాల ఉత్తమ పాఠశాల గా ఎంపిక కావడంలో బోధనా రంగంలో ఉపాధ్యాయ బృందం డిజిటల్ బోధన, లైబ్రరీ వినియోగం, సైన్స్ పట్ల అవగాహనతో కూడిన శాస్త్రీయ బోధన,వైయక్తిక భేదాలను అనుసరించి బోధన, సైన్సు బోధనలో ప్రయోగాల నిర్వహణ, సాంఘిక శాస్త్ర బోధనలో సమకాలీన అంశాలపై అవగాహనతో కూడిన బోధన, క్రీడా రంగంలో తర్ఫీదు నిచ్చి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలకు పంపడం, ఉపాధ్యాయ బృందం విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా మా పాఠశాల రాష్ట్రస్థాయిలో ఈ గుర్తింపు పొందింది అని అన్నారు.

## ఎల్లారెడ్డి మండలం వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ ఏర్పాటు కు నిర్ణయం





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 08:** ఎల్లారెడ్డి పేట మండలంలో పని చేస్తున్న వివిధ దిన పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సమావేశమై ఇప్పటి వరకు ఎల్లారెడ్డి పేట లో కొనసాగిన రెండు ప్రెస్ క్లబ్ ల కార్య వర్గాలను రద్దు చేస్తూ తీర్మానం చేశారు. నూతనంగా వర్కింగ్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ పేరిట నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయుటకు మెజారిటీ జర్నలిస్టులు అంగీకరించారు ఈ నెల 16 న మండల కేంద్రం లో గల సాయి మణికంఠ గార్డెన్ లో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు జర్నలిస్టులు అంగీకారం తెలిపారు

# నూతనంగా పట్టణ మండల అధ్యక్షులకు ఘనంగా సన్మానం





**తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 08:** జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన వీరమనేని పరుశురాం జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్ లను యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ నాయకత్వంలో ఇటీవల నూతనంగా మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగింది అందులో భాగంగా జమ్మికుంట మండల పార్టీ అధ్యక్షులు గా వీరమనేని పరుశురాం జమ్మికుంట టౌన్ అధ్యక్షులు సుంకరి రమేష్ లను నియమించిన సందర్భంగా జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ పక్షాన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు సూచనలు, సలహాలతో జమ్మికుంట మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని, నూతన ఒరవడి సృష్టించాలని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేయాలని అధ్యక్షులను కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, అరుణ్, ఇల్లంతకుంట యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజు కారింగుల రాజేందర్ నాయకులు ప్రశాంత్, సూర్య, జావిద్, బాను, అంజి, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వలేక నే ధర్నాలు

**కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు**

**కేటీఆర్ విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకో**

**మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ..**



**షణ్ముఖ వెలుగు వీణ వంక జనవరి 08:** రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే టీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని వీణ వంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్ల పైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణ మాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల చొప్పున రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రుణమాఫీ చేయడం జరిగిందని సాంకేతిక కారణాల వల్ల రుణ మాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ -రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేది ఒకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో క్వాట్ పిటీషన్ వేశారని అన్నారు. హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని ఎండీ సాహెబ్ హుస్సేన్ సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డపల్లి కొమురయ్య,కర్ర తిరుపతి రెడ్డి, చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కంకణాల జగదీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకల దాడి హేయమైన చర్య

**ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ చేతకానితనానికి నిదర్శనం**



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి జనవరి 08:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాదు లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ మూకలు రాళ్లు రువ్వడం చాలా హేయమైన చర్య అని బింగి వెంకటేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనలో తేలిపోయిందని ఈ కాంగ్రెస్ పార్టీ పాలించడం చేతకాకే పక్క రాష్ట్రాల వైపు చూస్తోందని ఓట్లేసి గెలిపించిన ప్రజలని గాలికి వదిలేసి పక్క రాష్ట్రపు తొత్తుల నాయకులు గా మారిపోయి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఇలాంటి సిగ్గులేని దాడులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు ఇలాంటి దాడులు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మంగళవారి పేట లో కార్డన్ సెర్చ్

# నర్సంపేట ఎసిపి కిరణ్ కుమార్





**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 08:** నేరాల నియంత్రణ కోరకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఖానా పురం మండలంలోని మంగళవారిపేట గ్రామంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో గుట్కా పోగా కు ఉత్పత్తులు స్వాధీన పర్చుకున్నారు. అక్రమంగా విక్రయిస్తున్న మద్యం ను పట్టుకోగా నాలుగు బెల్టు షాపులను సీజ్ చేశారు.అలాగే సరైన పత్రాలు లేని 21 వాహనాలను స్వాధీన పర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో యువత గంజాయి , మద్యం , గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.గంజాయి ,మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి సీఐ సాయి రమణ నెక్కొండ సీఐ చంద్రమెహన్ ఖానా పురం ఎస్సై రఘుపతి తో పాటు నర్సంపేట డివిజన్ ఎస్సై లు పోలీసు బృందం పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం

**- ఎల్లారెడ్డి పేట మండల విద్యాధికారి కృష్ణ హరి**

**- బదిలీపై వెళ్లిన గుండారం ఉపాధ్యాయులకు సన్మానం**



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 08:** చిన్నారుల మనసుల్లో చిరకాలం గుర్తిండిపోయేలా అంకితభావంతో పనిచేయడమే ఉపాధ్యాయులకు అసలైన గుర్తింపు అని ఎల్లారెడ్డి పేట మండల విద్యాధికారి కృష్ణ హరి అన్నారు. రాచర్ల గుండారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ హరి మాట్లాడుతూ, పిల్లల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీసే లా విద్యార్థులకు చిరకాలం గుర్తిండిపోయే విధంగా బోధిస్తే నే ఉపాధ్యాయులకు అసలైన గుర్తింపు అన్నారు. జీవితంలో ఎంత పెద్ద స్థాయికి ఎదిగినా, వారు ఒకప్పుడు ఉపాధ్యాయునికి శిష్యుడే అని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన పప్పుల శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, అంజయ్య, ప్రేమ్ సాగర్, కవిత లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణాధి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంధ్య రాణి, విజయలక్ష్మి, దేవదాసు, అశ్విని, పద్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గంజాయి డ్రగ్స్ పై అవగాహన సదస్సు




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జనవరి 08:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రభుత్వ కళాశాల లో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా యువతకు అవగాహన నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్ ఎం సౌమ్య హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య కానిస్టేబుల్స్ ఎండి ఫయాజ్ వై మహేశ్ ఏ. మౌనిక కాలేజీ ప్రిన్సిపాల్ సి హెచ్ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి- మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 08:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ గౌతమ్ అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ సమావేశంలో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు జిల్లా వివిధ శాఖల ఉన్నతాధికారులు దిశా కమిటీకి సంబంధించి ఐదు అంశాల మీద చర్చించారు కొందరు అధికారులకు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వ పథకాల మీద సమీక్షించి కేంద్రం ప్రవేశపెడుతున్న వివిధ పథకాల గురించి మీడియా ద్వారా అధికారులకు ప్రజలకు తెలియజేశారు అనంతరం ప్రభుత్వ అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు

## ఘనంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చరిత్రకెక్కిన "మెఘా" రక్తదాన శిబిరం**

**ఒకే రోజు 559 యూనిట్ల రక్తం సేకరణ**

**వనపర్తి జిల్లా వ్యాప్తంగా మొట్టమొదటిసారిగా 559 యూనిట్ల సేకరణ**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 08:** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరం అట్టహాసంగా కొనసాగింది. వనపర్తి నియోజకవర్గంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేలాది గా జనం తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానాన్ని చేశారు. ఈ రక్తదాన శిబిరాల్లో అత్యధికంగా 559 యూనిట్లు రక్తం సేకరించినట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం చరిత్రలో నిలిచిపోయిందని వారు పేర్కొనడం గమనార్హం. రక్త దానం శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసిన దాతలు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు

# శివారు ప్రాంతాల్లో వేగంగా జరుగుతున్న నగర, పట్టణీకరణ లకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలి:

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 08:** మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ చైర్మన్ మల్కాజ్ గిరి నియోజకవర్గ ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల సమీక్షా సమావేశంలో భాగంగా నిర్వహించిన "దిశ" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, అరికెపూడి గాంధీ లు హాజరై స్థానికంగా నెలకొని ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల్లో 10 శాతం మూసి బాధితులకు ప్రభుత్వం ఇస్తామని అంటున్నా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వచ్చి ఉండేందుకు వారు ముందుకు రావడం లేదు. కాబట్టి మిగిలి ఉన్న ప్లాట్ లలో కనీసం 10 శాతం స్థానికంగా ఉన్న వారికి కేటాయింపులు చేపట్టాలని కుత్బుల్లాపూర్ లో వివిధ ప్రాంతాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద లబ్ధిదారులకు ఇల్లు అప్పగించారు కానీ వారికి అవసరమైన మౌలిక వసతులను పూర్తి స్థాయిలో కల్పించలేదని మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద అంగన్ వాడి సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని అదే విధంగా ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికంగా ఎటువంటి స్మశాన వాటికలు లేవని కావున ప్రభుత్వ స్థలాల్లో (హిందూ, ముస్లిం, క్రిస్టియన్ లతో పాటు ఇతరులకు) స్మశాన వాటికలకు స్థలాన్ని కేటాయించి అన్ని వసతులతో కూడిన స్మశాన వాటిక లను నిర్మించి ఇవ్వాలని అదే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద అన్నీ మతాల వారికి అనుగుణంగా ప్రార్థన మందిరాలు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించాలని ఆయన సూచించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33 డివిజన్ లలోని నడిచే 33 స్వచ్ఛ ఆటోలలో 30 ఆటోలు పాడై పోవడంతో చెత్త తరలింపులో తీవ్ర జాప్యం జరగడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుందని గతంలో పారిశుధ్య నిర్వహణలో ఎన్నో "స్వచ్ఛ్ అవార్డు"లను గెలుచుకున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో నేడు ఇటువంటి పరిస్థితి నెలకొని ఉండడం బాధాకరమని కాబట్టి వెంటనే ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన లకు మందులను రంగారెడ్డి జిల్లా నుంచి తీసుకు రావాలంటే రవాణాలో తీవ్ర జాప్యం జరుగుతుందని కాబట్టి మందులను రంగారెడ్డి జిల్లా నుంచి కాకుండా మేడ్చల్ జిల్లా నుంచి సరఫరా చేసినట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవాఖానా లకు వేగంగా మందులను అందజేయవచ్చని విజ్ఞప్తి చేశారు .కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లో, హెల్త్ సెంటర్ లలో మౌలిక వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మౌలిక వసతుల కల్పన కు అవసరమైన చర్యలను చేపట్టాలని నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ లోని 5 వ, 32 వ వార్డులలోని అంగన్ వాడి కేంద్రాలకు నూతన బిల్డింగుల ను నిర్మించడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని సెంటర్ లలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు కొరత తీవ్రంగా ఉన్నందున నూతన నియామకాలు చేపట్టి అంగన్వాడీ లలో సిబ్బంది కొరతను తగ్గించాలి. మధ్యాహ్న భోజనానికి వినియోగించే వంట సామాగ్రి కొరత కూడా తీవ్రంగా ఉన్నందున వంట సామాగ్రిని అందజేసినట్లయితే మధ్యాహ్న భోజన సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుంది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట లోని మహేశ్వరం, బాచు పల్లి అంగన్వాడి సెంటర్లకు ఎటువంటి ప్రహరీ గోడ లేదని అదే విధంగా టాయిలెట్లు కూడా నిర్మించకపోవడంతో విద్యార్థులతో పాటు సిబ్బంది తీవ్ర అవస్థలు పడుతున్నారని కాబట్టి వెంటనే ఈ అంగన్వాడి సెంటర్ లలో ప్రహరీ గోడ, బాత్రూం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు

## మోర్చా నేతలు
## శ్రీకాంత్ నాయక్ , కట్ట రాజ్ కుమార్





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 08:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముట్టడికి బయలు దేరిన బిజెపి ఎస్టీ మోర్చా నేతలను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తూ బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ పిలుపుమేరకు కరీంనగర్ ఎస్టి మోర్చా నేతలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రౌడీయిజం చేసి ఇలాంటి దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదని, మా తడాఖా కూడా చూపెడతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మాన కొండూరు మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు ఎస్.అనిల్, వెస్ట్ జోన్ అధ్యక్షులు ఇస్లావత్ రవి నాయక్, కె. అవినాష్, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పోలీస్ స్టేషన్ మారుతి నగర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ సీజ్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 08:** గత కొన్ని రోజుల నుండి మేడిపల్లి వైపు నుండి నిజామాబాద్ వైపు లారీల్లో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని సమాచారంతో ఉదయం రెవెన్యూ శాఖ పోలీస్ శాఖ కలిసి మెట్ పల్లి శివారులోని మారుతీ నగర్ వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా కోరుట్ల వైపు నుండి ఒక లారీ రాగా అట్టి లారీని తనిఖీలు చేయగా అందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేని ఇసుక కలిగి ఉండగా లారీ డ్రైవర్ ను విచారించగా తన పేరు దిలీప్ అదిలాబాద్ జిల్లా అని తాను కొంత కాలంగా ఆర్మూర్ కు చెందిన పల్లెపు రాజన్న దగ్గర లారీ డ్రైవర్ గా పనిచేయుచున్నానని దానిలో భాగంగా ఈరోజు ఉదయం మేడిపల్లి శివారులో ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనం గా ఇసుకను లారీలో నింపుకొని వచ్చుచుండగా పోలీసులు పట్టుకున్నారని తెలుపగా అట్టి లారీని ఇసుకతో యుక్తంగా పంచనామా రాసి రెవెన్యూ శాఖ మెట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఫిర్యాదు చేయగా మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ అట్టి లారీ డ్రైవర్ పై లారీ యజమాని రాజన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఇక నుండి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను లారీల్లో గాని ట్రాక్టర్ లలో గాని నింపుకుని వచ్చినచో వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు

## బర్కతపుర పాఠశాల లో సంక్రాంతి సంబరాలు, రంగోలి పోటీలు





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 08:** వాసవి క్లబ్ అఫ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్ పుర పాఠశాలలో పిల్లలకు రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 24 మంది ఆడపిల్లలు పాల్గొని రంగు రంగుల ముగ్గులతో అలరించారు. అందమైన ముగ్గులకు బహుమతులు అందచేశారు, మరియు అబ్బాయిలకు గాలిపటాలు వితరణ చేశారు. విద్యార్థులకు గాలిపటాలు పోటీలు నిర్వహించి ఉపాధ్యాయులు అందరూ భాగస్వాములై జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ప్రధానోపాధ్యాయులు శ్రీ కృపాల్ సింగ్ మాట్లాడుతూ పండగ విశిష్టత మరియు గాలి పటాలు ఎగురవేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, విద్యార్థుల లో దాగి ఉన్న సృజనత్మాకత ను బయటకి తీసుకురావడానికి మరియు ప్రోత్సాహకం ఇవ్వడానికి పోటీలు ఏర్పాటు చేయనైనది అని చెప్పారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అఫ్ సీనియర్ సిటిజెన్ మెంబెర్స్ అధ్యక్షులు చెన్న రవీంద్ర నాథ్ సెక్రటరీ చింతల భైరయ్య మరియు పాఠశాల సిబ్బంది జ్యోత్స్న, సుచిత్ర,అర్షిదా ఫిర్దోస్, వింధ్య తాయి మరియు ఆనంద్, దిలీప్ లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించే వారు
# శిక్షార్హులే - మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 08**

వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లల దేనని,వారిని విస్మరించే వారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయం ను కళా నగర్ లో ఆర్డీవో డి.ఎస్పీ లు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ, రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్ లను ఆర్డీవో శ్రీనివాస్ డిఎస్పీ ఏ రాములు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో,డి.ఎస్పీ,లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతో పాటు జరిమానా విధించే వీలుందన్నారు.

మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు.పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధులు సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ తమదేనన్నారు. తమ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని ,వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు. ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజన్స్ ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, వెల్ముల ప్రభాకర్ రావు, ఎం.స్వామి, పబ్బా శివానందం, రాజ్ మోహన్ ,స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, మనుమయ సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో గ్రంధాలయం, ప్రభుత్వ ఆసుపత్రి వసతులు కల్పించండి.




**షణ్ముఖ వెలుగు, సిటీ ప్రతినిధి, జనవరి 8.** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించిన నేపథ్యంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను సాయిని నవీన్ కుమార్ కలిసి బోడుప్పల్ లో ముఖ్యమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు . ముఖ్యంగా బోడుప్పల్ పరిధిలో గ్రంథాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, మినీ స్టేడియం, బస్సు షెల్టర్లు, అంగన్వాడి కేంద్రాలు అభివృద్ధి,బస్తీ దవాఖానాల ఏర్పాటు,16వ డివిజన్ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం , 25వ డివిజన్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు గురించి మేయర్ కు విన్నవించాడు. అదే విధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జవహర్ నవోదయ విద్యాలయం బోడుప్పల్లో ఏర్పాటు చేయుటకు కౌన్సిల్లో తీర్మానం చేయవలసిందిగా మేయర్ ని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మేయర్ త్వరలో బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. అదే విధంగా మిగతా సమస్యలు కూడా పరిష్కరించడానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సాయిని నవీన్ కుమార్, బద్దుల శ్రీకాంత్, సాయి యాదవ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ చింతల చెరువు కబ్జాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోకస్

**బహుళ అంతస్తుల భవనాన్ని సందర్శించిన హైడ్రా కమీషనర్ ఎవీ రంగనాథ్.**





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 08** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ పరిధిలోని ఆక్రమణలు, చెరువు కబ్జాలపై హైడ్రా ఫోకస్ పెంచింది. అందులో భాగంగానే బుధవారం హైడ్రా కమీషనర్ ఎవీ రంగనాథ్ కార్పొరేషన్ పరిధిలోని చింతల చెరువును సందర్శించారు. అనంతరం అక్కడ జరిగిన కబ్జా వివరాలను మేయర్ తోటకూర అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగనాథ్ కు వివరించారు. దీనికి స్పందించిన హైడ్రా కమీషనర్ త్వరలోనే ఫిర్యాదులపై సంయుక్త విచారణ జరిపించి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, కుర్రి శివశంకర్,విక్రం గౌడ్, మేకల యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com